

- చేప, రొయ్య సాగుతో మారిన జీవన ప్రమాణాలు
- కొల్లేరు సరస్సు తీరంలో 18 గ్రామాలు
- ఇక్కడ గెలిచిన పార్టీదే సీఎం పీఠంగా సెంటిమెంట్
- డెల్టాలో వరి సాగు.. మెట్టలో ఉద్యానవన ఫలాలు
- ఐస్ పరిశ్రమలు, టైల్స్ విక్రయాలకు ప్రసిద్ధి
- నియోజకవర్గం మీదుగా రెండు జాతీయ రహదారులు
- ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యేగా మూర్తిరాజు రికార్డు



కొల్లేటిలో కిలకిలలు

ఆక్వా అలలు

నిడమర్రు /ఉంగుటూరు

నూజివీడు జమిందారులు పాలన నుంచి బ్రిటీష్ ఇండియా మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా 1925 ఏప్రిల్ 15న ఏర్పడిన పశ్చిమగోదారి జిల్లాలో 1967లో ఉంగుటూరు నియోజకవర్గం ఏర్పాటైంది. మారుతున్న కాలంతోపాటు అనేక మార్పుల్లో భాగంగా నియోజకవర్గంలోని మండలాలు, జిల్లా మార్పులు చోటు చేసుకున్నాయి. రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ఒకసారి గెలిచిన అభ్యర్థి పనితీరు ఆధారంగా మరోసారి గెలుపు ఓటములు ఆధారపడి ఉంటాయి. నియోజకవర్గంలో ఒకవైపు కొల్లేరు ప్రాంతం, మరోవైపు మెట్ట ప్రాంతాలున్నాయి. వీటి మధ్యలో రావులపాలెం 216ఎ హైవే, వైజాగ్ 16 హైవే పేరుతో రెండు జాతీయ రహదారులు ఉండటం ప్రత్యేకం. భీమడోలు మండలం గుండుగొలను వద్ద ఈ రహదారులు రెండు వేరు అవుతాయి. ఇక్కడ డెల్టాలో పూర్వం నుంచి వరి సాగు జీవనాధారంగా ఉండేది. దీంతో అప్పట్లో 52 వరకూ రైస్ మిల్లులు ఉండేవి. ధాన్యం వ్యాపారాలు పెద్ద ఎత్తున సాగేవి. 20 ఏళ్లుగా ఆక్వా సాగు అభివృద్ధితో ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. చిన్న సన్నకారు రైతు సైతం ఆర్థికంగా బలపడ్డారు. 22 వేల ఎకరాల వరకూ ఇక్కడ చేపల, రొయ్యలు సాగవుతున్నాయి. ఈ ప్రాంతంలో దివంగత మాజీ మంత్రి చింతలపాటి మూర్తిరాజు బాపిరాజు విద్యాసంస్థలు పేరుతో 52 వరకూ పాఠశాలలు, కాలేజీలు స్థాపించి కొల్లేరు గ్రామాల్లో మహిళా విద్యను ప్రోత్సహించారు. కొల్లేరులో ఆక్వా చెరువులకు మూర్తిరాజు బీజం వేసారు. మెట్ట ప్రాంతంలో టైల్స్ పరిశ్రమలు, ఉద్యానవన పంటలు, కోళ్ల ఫారాలు, దేశం, విదేశాలకు ఆక్వా ఎగుమతుల పరిశ్రమలతో వ్యాపారం రంగంలో ముందుంది.





ఉంగుటూరులో మార్పులు

1967 ఎన్నికల సమయంలో ఉంగుటూరు, భీమడోలు, నల్లజర్ల, ద్వారక తిరుమల మండలాలతో ఈ ఉంగుటూరు నియోజకవర్గం ఏర్పాటైంది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో ఉంగుటూరు నియోజకవర్గంలో ఉన్న ద్వారకాతిరుమల, నల్లజర్ల మండలాల స్థానంలో అత్తిలి నియోజకవర్గంలో ఉన్న గణపవరం, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉన్న నిడమర్రు మండలాలను పూర్తిగా ఉంగుటూరు సెగ్మెంట్‌లో కలిపారు. జిల్లాల పునర్వ్యస్థీకరణలో పశ్చిమగోదారి జిల్లా కేంద్రం భీమవరానికి సమీపంలో గణపవరం ఉన్నందున ప్రజల డిమాండ్ మేరకు ఏలూరు జిల్లాలో ఉన్న గణపవరం మండలాన్ని 2023 ఫిబ్రవరిలో పశ్చిమగోదారి జిల్లాలో విలీనం చేస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీంతో గణపవరం మండలం ఏలూరు రెవెన్యూ డివిజన్ నుంచి భీమవరం రెవెన్యూ డివిజన్‌లో విలీనమైంది. ప్రస్తుతం గణపవరంలోని పోలీస్ స్టేషన్, మండల విద్యాశాఖ ఏలూరు జిల్లా పర్యవేక్షణలో ఉన్నాయి.

కొల్లేరు సరస్సు పరిధిలో 18 గ్రామాలు

పక్షి ప్రేమికులకు స్వర్గధామమైన కొల్లేరు సరస్సు సుమారు 80 కిలోమీటర్లు పరిధిలో నిడమర్రు, భీమడోలు మండలాల్లోని 18 గ్రామాలు విస్తరించి ఉంది. ఇక్కడి ప్రజలకు మత్స్య సంపదపైనే జీవనాధారం. ఇటీవల అటవీశాఖ గణాంకాల ప్రకారం ఈ పరీవాహక ప్రాంతాల్లో దేశ, విదేశీల నుంచి ఇక్కడకు 105 రకాల పక్షిజాతులను, 81,495 పక్షులను గుర్తించారు. వీటిలో మొదటి స్థానంలో కోయిలలు (స్వాలో), రెండో స్థానంలో గూడబాతులు (పెలికాన్) ఉన్నాయి.

కొల్లేరుపై వైఎస్ జగన్ సర్కారు ప్రత్యేక దృష్టి

కొల్లేరు ప్రాంతంలో పర్యావరణానికి హాని కలిగించే చర్యలను నియంత్రించేందుకు వైఎస్ జగన్ సర్కారు ప్లస్ కాంటూరుకి పైన 10 కిలోమీటర్లు పరిధి వరకూ వరకూ ఎకో సెన్సిటివ్ జోన్ సరిహద్దులుగా ప్రతిపాదించనున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో అధికారులు పర్యటించి గ్రామ సభల్లో ప్రజాభిప్రాయాలు, అభ్యంతరాలు సేకరించి ఉన్నత అధికారులకు నివేదించారు.

చరిత్రలో ముఖ్యాంశాలు

- 1961లో ఉంగుటూరులో మూర్తిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిత భారత సర్వోదయ సమ్మేళనంలో నాటి రాష్ట్రపతి బాబూరాజేంద్రప్రసాద్, భారతరత్న జయప్రకాష్ నారాయణ, భూదానోద్యమ నేత వినోబా భావే, మాజీ ముఖ్యమంత్రులు దామోదరం సంజీవయ్య, జలగం వెంగళరావు వంటి ప్రముఖులు హాజరయ్యారు. ఈ సమ్మేళనం కోసం నాచుగుంట వద్ద తాత్కాలిక రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడం విశేషం
- మహాత్మాగాంధీ ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించే లక్ష్యంతో మాజీ మంత్రి మూర్తిరాజు 1987లోనే రూ.కోటి వ్యయంతో పార్లమెంట్ నమూనాతో పెద నింద్రకొలనులో మహాత్మాగాంధీ భవనం నిర్మించారు.
- ఏలూరు జిల్లాలోనే అతిపెద్ద షష్ఠి ఉత్సవాలు కైకరంలో ఏటా నిర్వహిస్తారు.
- అడవికొలనులో ప్రతి శ్రీరామనవమి ఉత్సవాల్లో పురుషులు లేకుండా మహిళలకు మాత్రమే ఒక్క రోజు షాపింగ్ చేసే కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహిస్తారు.
- జాతీయ స్థాయిలో ఆరోగ్యవంతమైన పంచాయతీగా భీమడోలుకు అవార్డు
- పోలసానపల్లి గురుకుల పాఠశాలలో స్పోర్ట్స్ కళాశాల విభాగం ఉంది.
- తాగునీరు, సాగు నీటి అవసరాలకు ఏలూరు, చిన కాపవరం, వెంకయ్య వయ్యేరు కాలువలే ప్రధాన వనరులు
- 136 గ్రామాలతో 1959లో గణపవరం సమితిలో ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, అత్తిలి నియోజవర్గంలో గ్రామాలు ఉండేవి
- ప్రస్తుతం ఎమ్మెల్యే వాసుబాబు తండ్రి ఏసుబాబు 1885లో గణపవరం సమితి చివరి అధ్యక్షుడిగా సేవలందించారు.
- 1913లో బ్రిటీష్, నూజివీడు జమిందారులు ఉమ్మడి పాలనలో వ్యాపారవేత్తలు ఏర్పాటు చేసిన శ్రీకన్యకాపరమేశ్వరి భవనం నేటికీ ఉపయోగపడుతోంది.

నియోజకవర్గం సమాచారం

గ్రామ పంచాయతీలు	84
గ్రామ సచివాలయాలు	76
రైతు భరోసా కేంద్రాలు	62
వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు	47
వెటర్నరీ ఆసుపత్రులు	05
ప్రభుత్వ ఆసుపత్రులు	07
ఆయుర్వేద ఆసుపత్రులు	03

ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	అందించిన లబ్ధి
వైఎస్సార్ పెన్షన్ కానుక	41,003	రూ.373.13 కోట్లు
జగనన్న అమ్మఒడి	29,696	రూ.116.13 కోట్లు
వైఎస్సార్ చేయూత	15,849	రూ. 69.40 కోట్లు
వైఎస్సార్ ఆసరా	48,124	రూ.154.65 కోట్లు
వైఎస్సార్ రైతు భరోసా	27,487	రూ.115.22 కోట్లు
ఇంటి నిర్మాణానికి నేరుగా	4,940	రూ. 69.91 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ	58,177	రూ.288.66 కోట్లు
వైఎస్సార్ కాపునేస్తం	6,320	రూ. 23.53 కోట్లు
ఉచిత పంటల బీమా	9,777	రూ. 21.12 కోట్లు
జగనన్న విద్యా దీవెన	14,345	రూ. 37.74 కోట్లు
జగనన్న వసతి దీవెన	11,724	రూ. 17.21 కోట్లు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	9,057	రూ. 8.44 కోట్లు
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	1929	రూ. 05.63 కోట్లు
వైఎస్సార్ బీమా	722	రూ. 10.92 కోట్లు
వైఎస్సార్ వాహన మిత్ర	1,518	రూ. 05.68 కోట్లు
సున్నా వడ్డీ పంట రుణాలు	12,427	రూ. 03.94 కోట్లు
జగనన్న చేదోడు	1,445	రూ. 03.35 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	11,505	రూ. 39.01 కోట్లు
కోవిడ్ సాయం (తెల్ల కార్డులు)	67,214	రూ. 08.91 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	6,704	రూ. 05.97 కోట్లు
వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా	201	రూ. 01.44 కోట్లు
అగ్రిగోల్డ్	329	రూ. 42.93 లక్షలు
అర్చకులు, ఇమాంలు, పాస్టర్లకు సాయం	215	రూ. 15.15 లక్షలు
వైఎస్సార్ నేతన్న నేస్తం	32	రూ. 18.32 లక్షలు
వైఎస్సార్ లా నేస్తం	02	రూ. 2.10 లక్షలు
వైఎస్సార్ మత్స్యకార భరోసా	02	రూ. 55 వేలు

పరోక్ష లబ్ధి

పథకం పేరు	లబ్ధిదారులు	పొందిన లబ్ధి రూ. కోట్లలో
జగనన్న తోడు	5,568	రూ.5.87
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	9,347	రూ.17.25
జగనన్న గోరుముద్ద	14,485	రూ.11.92
జగనన్న విద్యాకానుక	16,174	రూ.11.39
విద్యార్థులకు ట్యాబ్‌లు	2,710	రూ.4.29కోట్లు
ఇళ్ల స్థలాలు (భూసేకరణ, పరిహారం చెల్లింపు)	4,292	రూ.81కోట్లు
ఆక్వాలో విద్యుత్ రాయితీ	3,908	258.52 కోట్లు

అభివృద్ధి పనులు	నిర్మాణాలు	నిధులు రూ. కోట్లలో
సచివాలయ భవనాలు	65	29.31
ఆర్‌బీకే భవనాలు	62	16.28
వైఎస్సార్ హెల్త్ క్లీనిక్స్	48	10.30
డిజిటల్ లైబ్రరీలు	12	2.31
కమ్యూనిటీ మరుగుదొడ్లు	54	1.90
అంగన్‌వాడీ (నాడు-నేడు)	36	2.84
జల్ జీవన్ మిషన్ పనులు	79	28.76
సీసీ డ్రైయిన్లు	451	9.98
సీసీ రోడ్ల పనులు	659	24.82
నాడు-నేడు పాఠశాలలు	169	44.12
నాబార్డ్ నిధులు	05	2.23
ఆర్‌అండ్‌బీ రోడ్లు	03	5.75
మండల పరిషత్ నిధులు	87	3.87
జెడ్పీ నిధులు	63	4.34
ఎంపీ నిధులు	33	2.80
గడపగడపకు నిధులు	130	10.33
విలేజ్ వాటర్ పైప్‌లైన్	20	2.80
వాటర్ ట్యాంకులు	15	4.68
ఎన్ఆర్‌జీఎస్ పనులు	4.020	16.99
వైఎస్సార్ జలకళ	50	0.72

రాజకీయ నేపథ్యం

- 1985 అసెంబ్లీ ఎన్నికల నుంచి ఉంగుటూరు నియోజకవర్గంలో ఏపార్టీ గెలిస్తే అదే పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడుతుందని సెంటిమెంట్‌గా భావిస్తారు.
- పత్తేపురానికి చెందిన చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు 1952లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి మద్రాసు శాసన సభకు మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1955,1962లో పెంటపాడు, నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. 1967లో ఉంగుటూరు నియోజకవర్గం ఏర్పడింది.
- టీడీపీ ఆవిర్భావంతో 1985లో నిర్వహించిన ఎన్నికల్లో కంటమనేని శ్రీనివాసరావు టీడీపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థి దక్ష లక్ష్మణశాస్త్రిపై విజయం సాధించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడింది.
- 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా చావా రామకృష్ణ టీడీపీ అభ్యర్థిగా ఉన్న కంటమనేని శ్రీనివాసరావుపై గెలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.
- 1994లో టీడీపీ అభ్యర్థి కొండేటి విశ్వనాథం కాంగ్రెస్ అభ్యర్థి చావా రామకృష్ణపై విజయం సాధించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడింది.
- 1999లో టీడీపీ అభ్యర్థిగా ఉన్న కొండేటి విశ్వనాథం కాంగ్రెస్ అభ్యర్థి చావా రామకృష్ణపై గెలిచారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడింది.
- 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వట్టి వసంతకుమార్ టీడీపీ అభ్యర్థి ఇమ్మని రాజేశ్వరిపై విజయం సాధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.
- 2009 ఎన్నికల్లో వట్టి వసంతకుమార్ టీడీపీ అభ్యర్థి గన్ని లక్ష్మీకాంతంపై విజయం సాధించారు. (2004 ఎన్నికల వరకూ ఉంగుటూరు నియోజకవర్గంలో ఉన్న ద్వారకాతిరుమల, నల్లజర్ల మండలాల స్థానంలో నిడమర్రు, గణపవరం మండలాలు కలిసాయి.) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.
- 2014లో టీడీపీ అభ్యర్థి గన్ని వీరాంజనేయులు వైఎస్సార్ సీపీ అభ్యర్థి పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు)పై విజయం సాధించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడింది.
- 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పుప్పాల వాసుబాబు టీడీపీ అభ్యర్థి గన్ని వీరాంజనేయులపై విజయం సాధించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడింది.

ఓటర్ల వివరాలు

జనాభా	పురుషులు	మహిళలు
2,58,524	1,01,152	1,04,177
ఓటర్లు 2,05,334	థర్డ్ జెండర్ 05	





క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన శ్రేణులు



అంబర్‌పేటలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరినవారికి కండువాలకు వేసి ఆహ్వానించిన పుప్పాల కార్తీక్

భీమడోలు: గుండుగొలను, అంబర్‌పేటలోని జనసేన, టీడీపీకి చెందిన 20 కుటుంబాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం రాత్రి స్వచ్ఛందంగా వచ్చి వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ విజయానికి తామంతా యుద్ధ సైనికుల్లా పని చేస్తామని వారంతా ముక్తకంఠంతో పేర్కొన్నారు. అంబర్‌పేటలో మండల వైఎస్సార్‌సీపీ బాధ్యుడు పుప్పాల కార్తీక్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా 10 కుటుంబాలకు చెందిన టీడీపీ శ్రేణులు ఆపార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కార్తీక్ పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు.గుండుగొలనులో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ కాలనీ, సగర్ల కాలనీలోని 10 కుటుంబాలకు చెందిన వారంతా ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

వైభవంగా నాగాశ్విని పేరంటాలమ్మ ఉత్సవాలు

దెందులూరు: గాలాయగూడెం గ్రామ దేవత నాగాశ్విని పేరంటాలమ్మ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం నాగాశ్విని పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ నిర్వాహకులు పూజారి అన్నవరం, దుర్గ, పూజారి శ్రీనివాసరావు, కనకదుర్గ దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. గ్రామ ఆడపడుచులకు గాలాయగూడెం నుంచి పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలను సమర్పించారు.

హామీలన్నీ నెరవేర్చిన ఆదర్శ నేత సీఎం జగన్

ఉంగుటూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీలన్నీ నెరవేర్చిన ఆదర్శ నాయకుడని, అమలు చేయని హామీలిచ్చి ప్రజలను మోసం చేయడం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నైజం అని వాటిని ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీని బలపర్చాలని ఆయన కోరారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పందిరెడ్డిగూడెం, గోపాలపురం, రామచంద్రపురం, నల్లమాడు, యర్రమిల్లిపాడు, గొల్లగూడెం, కంసాలిగుంట, గోపినాథపట్నం, నారాయణపురంలో ప్రచారం చేశారు. వాసుబాబుతోపాటు గోపాలపురం సర్పంచి నవీన్, నల్లమాడు సర్పంచి గౌతు రాము, నల్లమాడు నాయకుడు సుంకవల్లి రవి, యర్రమిల్లిపాడు సర్పంచి తమ్మిన శ్రీను ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యుడు గౌతు శ్రీనివాసరావు, గోపాలపురం సర్పంచి మద్దిపాటి నవీన్, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, నాయకులు మలకలపల్లి నాగు, దాసరి సత్యనారాయణ, కంసాలిగుంట బాబ్జి, గోపినాథపటన్ం సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి, మరడ మంగరావు, కొరిపల్లి జయలక్ష్మి, పెనుగొండ బాలకృష్ణ, పుప్పాల గోపి, పాత్తూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



గోపన్నపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్



రామచంద్రపురంలో మాట్లాడుతున్న పుప్పాల వాసుబాబు

విస్తృతంగా ఎన్నికల ప్రచారం

దెందులూరు: మన ఊరికి- మన అబ్బయ్య చౌదరి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సోమవరప్పాడు ఆర్‌టీసీ కాలనీ, సాయినగర్, వీరభద్రపురం, ఉప్పుగూడెం, ఆంజనేయనగర్ కాలనీ, చల్లపల్లి, యడ్లవారిగూడెం, గోపన్నపాలెం, కొత్తపల్లి, చల్లపల్లి, వేగవరం, నాగులదేవునిపాడు, గాలాయగూడెంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 7.30 గంటల నుంచి ఆయా గ్రామ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. దెందులూరు మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల వైస్ ప్రెసిడెంట్ వేమూరి జితేంద్ర, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సోమవరప్పాడు సర్పంచ్ సరిగే నాగరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి నూకరాజు , నాయకులు మేకా సాంబశివరావు, మామిళ్ళ బాలాజీ, రాజు, అమర్నాథ్, పరిశుద్ధం, చల్లపల్లి రామకృష్ణ, చల్లా మేరిరాజు, కట్టా ఏసుబాబు ఉన్నారు. వేమూరి జితేంద్ర ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గోపన్నపాలెంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షుడు చలమోలు అశోక్‌గౌడ్, నాయకులు కొండేటి గంగాధర్‌బాబు, ఎంపీటీసీలు సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలి ప్రసాద్, తోట పద్మారావు, మాగంటి కృష్ణమోహన్, ఏనుగు రామాంజనేయులు, మోర్ల సుబ్బారావు, వీరంకి సత్యనారాయణ, మోదుగు రామలింగేశ్వరరావు ఉన్నారు. గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గాలాయగూడెంలో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ పూజారి అచ్చియ్య, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, గంటా కోటేశ్వరరావు, పెద్దిశెట్టి బసవయ్య, గంటా సుబ్బారావు, తోట వెంకన్న, బోయపాటి గణేష్, ముసునూరి శ్రీనివాసరావు, కొండపల్లి శ్రీధర్, ఇరుకులపాటి సాంబశివరావు, మొటపర్తి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



గుండుగొలనులో ప్రచారం చేస్తున్న ఉపసర్పంచ్ సూర్యనారాయణరాజు



మండలపర్రులో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు సతీమణి ఆదివల్లి

విశ్వాసనీయతకు ప్రతి రూపం వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో

భీమడోలు: విశ్వాసనీయత, విలువలకు ప్రతి రూపం వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో అని వైఎస్సార్ సీపీ మండల బాధ్యుడు పుప్పాల కార్తీక్ అన్నారు. అంబర్‌పేటలో సోమవారం రాత్రి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ కారుమూరి సునీల్‌యాదవ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఏపూరి భానుదీపిక రాంబాబు, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీటీసీ దాసరి విజయభాను, గ్రామ పార్టీల అధ్యక్షులు రామిశెట్టి శ్రీను, కర్రి శ్రీను, కుచ్చర్ల బాబూరావు, పిచ్చెట్టి నాగు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, నాయకులు సురేష్ పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమాభివృద్ధి

భీమడోలు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలోనే గడపగడపకూ సంక్షేమాభివృద్ధిని తీసుకెళ్లిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందని గుండుగొలను ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు అన్నారు. గ్రామంలోని బీసీ కాలనీ, సగర్ల ఏరియాల్లో సోమవారం రాత్రి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, నాయకులు దోకల మురళీ, గొటికల మురళీ, నల్ల శంకర్, నల్ల శ్రీనివాసరావు, జహీర్, వగ్వాల రామన్, కోరుకల్లు పార్టీ అధ్యక్షుడు వేములమంద రామరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాసుబాబు సతీమణి ప్రచారం

నిడమర్రు: ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సతీమణి ఆదివల్లి రమణి సోమవారం మందలపర్రులో ఇంటింటి ప్రచారం చేసి మహిళలకు బొట్టు పెట్టి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే మరదలు లక్ష్మీ మాణిక్యాంబ, ఎమ్మెల్యే కుమార్తెలు స్నిగ్ధ, ప్రజ్ఞ, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, ఎంపీటీసీ ముదునూరి త్రివేణి, సర్పంచ్ దెందుకూరి త్రిమూర్తిరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు బత్రాజు ప్రసాదు, గూడా సాల్మన్, ఉపసర్పంచ్ తుమ్మూరి సుబ్బయ్య, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సంకు పుల్లయ్య, గొట్టుముక్కల విశ్వనాథరాజు, ధనుకొండ శ్రీను తదితరులున్నారు.

అడవికొలనులో ఎన్నికల ప్రచారం

నిడమర్రు: ఎమ్మెల్యే సోదరుడు వైఎస్సార్ సీపీ మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు సోమవారం అడవికొలనులో ప్రచారం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు పాపోలు వెంకట సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు పోశింశెట్టి గణేష్, రైతు సంఘం నేత నిమ్మల బుజ్జి, నిమ్మల రాము, ఆర్‌బీకే చైర్మన్ పాపోలు సుబ్బారావు తదితరులున్నారు.

ఘనంగా పల్లాలమ్మ జాతర ప్రారంభం

ఉంగుటూరు: రాచూరు గ్రామదేవత పల్లాలమ్మ జాతర మహోత్సవం ప్రారంభమైంది. ఆదివారం అమ్మవారి గుడి నుంచి నడివీధిలోకి తీసుకువచ్చి పూరి గుడిసెలో ఉంచారు. ఊరి పొలిమేర్ల కట్టి, అమ్మవారికి సోమవారం చలినైవేద్యాలు సమర్పించారు. ఆలయ ధర్మకర్త మంద శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగి తొలగింపు

ఉంగుటూరు: కైకరం గ్రామ పంచాయతీలో కాంట్రాక్టు ఉద్యోగి పోతురాజుల శాంతరాజును విధుల నుంచి తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకుమార్ వెల్లడించారు. ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు రుజువు కావడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి విధుల నుంచి తొలగించినట్లు ఆయన తెలిపారు.